బీఆర్ఎస్ గెలుపు ఇప్పుడే అవసరం

పదేళ్ల పాలనలో తెలంగాణలో సాగునీటి సమస్య, కరెంటు సమస్య అన్నది లేకుండా పోయింది. కానీ, కాంగ్రెస్ వచ్చిన మూడు నెలలకే కరెంటు సమస్యలు వస్తున్నయి. నీళ్లు లేక పొలాలు ఎండిపోతున్నయి. మరోసారి తెలంగాణ గళాన్ని మరింత బలంగా వినిపించేందుకు కేసీఆర్ సర్ కరీంనగర్‌లోని ఎస్ ఆర్ఆర్ కళాశాల మైదానాన్ని ఎంచుకోవడం రాష్ట్ర ఉద్యమ సమయాన్ని గుర్తు చేసింది. నిజంగా అప్పటి సభ దృశ్యాలు ఇప్పుడు గుర్తుకు వస్తున్నయి. ఇప్పుడు కూడా బీఆర్ఎస్ బలంగా ఎందుకు ఉండాలో అర్థమవుతున్నది.

- చంద్రశేఖర్, కరీంనగర్ (కార్పొరేషన్)

వినోద్‌కుమార్‌ను గెలిపించుకుంటం

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందో లేదో కరెంటు పోతున్నది. పంటలకు సాగునీరు లేకుండా పోయింది. మరి ఇన్నాళ్లు కేసీఆర్ ఎలా ఇచ్చారు. అది కూడా తెలుసుకోకపోతే ఎలా?. ఇప్పుడు ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవడం ఎంతో అవసరం. ఇప్పుడు వీళ్లు ఉంటేనే ప్రభుత్వంపై పోరాటం చేస్తరు. లేకపోతే ఎవరు మాట్లాడుతరు?. ఎక్కడికక్కడ మళ్లీ పాత రోజులే వచ్చేలా ఉన్నయి. అందుకే ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్‌కుమార్‌ను గెలిపించుకుంటం.

- మామిండ్ల అంజయ్య, రాజన్న సిరిసిల్ల (కార్పొరేషన్)

ఉద్యమ స్ఫూర్తి ఇప్పటికీ ఉంది

ఎస్సారార్ కళాశాల మైదానంలో తెలంగాణ కోసం ఏ స్థాయిలో అయితే సింహగర్జన జరిగిందో ఇప్పటి సభ కూడా అదే తీరులో జరిగింది. రాష్ట్రం రాక ముందు ఉన్న పరిస్థితులే ఇప్పుడు వస్తున్నాయా అన్నట్లుగా మారింది. ఇలాంటి సమయంలో కేసీఆర్ సభకు కరీంనగర్ నుంచే మళ్లీ పార్లమెంట్ ఎన్నికల శంఖారావం పూరించడం మాలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ ఎన్నికల్లో వినోద్‌కుమార్‌ను ఎంపీగా గెలిపించుకునేందుకు కృషి చేస్తాం.

- శ్రీనివాస్‌రెడ్డి, కరీంనగర్(కార్పొరేషన్)

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, KOLAGANTI RAVI R/o. 1-23/1, Aggimalla, Gollapalli, Jagityal, TS. I have changed my name as KOLAGANI RAVI S/o. KOLAGANI NARSAIAH.
NT-319486

★I, JADARKONDA ILAIAH (also known as) AYLAIAH S/o. KOMURAIAH R/o. 7-2, Desharajpalli, Ramadugu, Karimnagar, TS. Changed my name as JATHARAGONDA ILAIAH S/o. JATHARAGONDA KOMURAIAH (also known as) KOMARAIAH
NT-319486

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు మొక్క అందజేసి స్వాగతం పలుకుతున్న ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల, తదితరులు

వేదికపై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నమస్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, పొడితల సతీశ్‌కుమార్

తిమ్మాపూర్: ఎల్ఎండీలోని ఎస్సారెస్పీ గెస్ట్‌హౌస్‌లో కేసీఆర్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు రావుల రమేశ్, తదితరులు

సభ సక్సెస్

- దారులన్నీ 'కదనభేరి' వైపే
- కేసీఆర్ సభకు తరలిన గులాబీ శ్రేణులు, అభిమానులు
- జై బీఆర్ఎస్ నినాదాలతో మార్మోగిన గ్రామాలు

జనసంద్రమైన ఎస్సారార్ కళాశాల మైదానం

కార్పొరేషన్/హుజూరాబాద్ టౌన్/ రూరల్/ ఇల్లందకుంట/ సైదాపూర్/ గంగాధర/ శంకరపట్నం/ గన్నేరువరం, మార్చి12: కరీంనగర్‌లో నిర్వహించిన బీఆర్ఎస్ కదనభేరి సభ విజయవంతమైంది. పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి గులాబీ దండు తోపాటు అభిమానులు, ప్రజానీకం స్వచ్ఛందంగా లక్షకు పైగా తరలివచ్చి పార్టీ అధినేత కేసీఆర్‌పై ఎనలేని అభిమానాన్ని చాటింది. గులాబీ జెండాల రెపరెపలు.. జై బీఆర్ఎస్ నినాదాలతో గ్రామాలు మార్మోగగా, సభా విజయవంతం కావడం పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి సుమారు 25వేల మంది స్వచ్ఛందంగా తరలి వెళ్లగా, వారి వెంట హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, కౌన్సిలర్లతో పాటు, పీఏసీఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి, జడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి, ఎంపీపీ ఇరుమల్ల రాణి-సురేందర్‌రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు గూడూరి ప్రతాప్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు ఐలయ్య ఉన్నారు. ఇల్లందకుంట నుంచి తరలివెళ్లిన వారిలో పీఏసీఎస్ వైస్ చైర్మన్లు కందాల కొమురెల్లి, ఉడుత వీరస్వామి, ఎంపీటీసీ విజయకుమార్, నాయకులు రాజిరెడ్డి, కుమార్, రత్నాకర్, సంపత్, వేణు, రమేశ్, రాజిరెడ్డి, చంద్రయ్య, సంపత్, సమ్మిరెడ్డితో పాటు తదితరులు ఉన్నారు. సైదాపూర్ మండలం నుంచి సుమారు 3500 మంది సభకు తరలివెళ్లగా, వారి వెంట జడ్పీ వైస్ చైర్మన్ పేరాల గోపాలరావు, ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు చంద శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి ఉన్నారు. గంగాధర మండలంలోని 33 గ్రామాల నుంచి బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు వేలాదిగా తరలివెళ్లగా, అంతకుముందు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో మధురానగర్ చౌరస్తా గులాబీమయమైంది. గన్నేరువరం, శంకరపట్నం మండలాల నుంచి పెద్ద సంఖ్యలో వాహనాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మానకొండూర్ మండలం ముంజంపల్లి నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు వాహనాల్లో కదనభేరి సభకు బయలుదేరగా, మాజీ సర్పంచ్ రామంచ గోపాల్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. చిగురుమామిడి మండలం నుంచి బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు వాహనాల్లో తరలి వెళ్లాయి. సభకు తరలిన వారిలో ఎంపీపీ కొత్త వినీత, వైస్ ఎంపీపీ బేతి రాజిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, సాంబారి కొమురయ్య, మండల నాయకులు తిరుపతి, సర్వర్ పాషా, దుడ్డెల లక్ష్మీనారాయణ, సన్నిల్ల వెంకటేశం, గ్రామాధ్యక్షులు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ఉన్నారు.



వేదికపై ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, సంజయ్, నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు,తదితరులు

ఎల్ఎండీలో కేసీఆర్

తిమ్మాపూర్, మార్చి12: కరీంనగర్ కదనభేరి సభకు వచ్చిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైదరాబాద్ వెళ్తూ ఎల్ఎండీలోని ఎస్సారెస్పీ గెస్ట్ హౌస్‌లో కొద్దిసేపు విడిది చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండలాధ్యక్షుడు రావుల రమేశ్, రాష్ట్ర నాయకుడు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మండల నాయకులు, తదితరులు ఆయనను కలిసి సత్కరించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలో పార్టీ పరిస్థితిపై రావుల రమేశ్‌ను అడిగి తెలుసుకున్నారు. వినోద్ కుమార్ గెలుపు కోసం కష్టపడాలని నాయకులకు సూచించారు. ఇక్కడ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్, జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారావు ఉన్నారు.

కేసీఆర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న చిట్టుమల్ల శ్రీనివాస్

గంగాధర: గట్టుభూత్కూర్ నుంచి సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

శంకరపట్నం: ఆముదాలపల్లి నుంచి కదనభేరి సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

'కదనభేరి' సైడ్ లైట్స్

కార్పొరేషన్/కమాన్‌చౌరస్తా/కలెక్టరేట్/తెలంగాణచౌక్, మార్చి 12: కదనభేరి సభ జనసంద్రమైంది. సాయంత్రం నాలుగు గంటలకే ఎస్సారార్ కళాశాల మైదానం జనంతో నిండిపోయింది.

- సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హెలీకాప్టర్‌లో వచ్చారు. సాయంత్రం 5.35 గంటలకు శాతవాహన యూనివర్సిటీ ప్రాంగణంలోని హెలీప్యాడ్‌లో దిగగా, కరీంనగర్ ఎంపీ అభ్యర్థి బీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మేయర్ వై సునీల్‌రావు, హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పూల మొక్క అందించి స్వాగతం పలికారు.
- సాయంత్రం 6.39 గంటలకు సభా వేదికపైకి కేసీఆర్ చేరుకోగా, ప్రాంగణమంతా 'జై కేసీఆర్.. జై తెలంగాణ' నినాదాలతో మార్మోగింది.
- కేసీఆర్ మాట్లాడుతూ.. ఓ మంత్రి రైతులపై చెప్పులతో కొట్టాలని మాట్లాడుతున్నారని, మరి రైతుల చెప్పులు అంతకన్నా గట్టిగా ఉంటాయా..? లేదా..? అన్నప్పుడు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది
- ఈ సారి ఎన్నికల్లో వినోద్‌కుమార్‌ను ఏం చేద్దాం..? అని కేసీఆర్ అడిగితే 'గెలిపిస్తాం' అంటూ ముక్తకంఠంతో ప్రకటించారు.
- ఒక్క నవోదయ విద్యాలయం కూడా తేని బండి సంజయ్‌కు ఓటెందుకు వేయాలన్నప్పుడు 'అవసరం లేదంటూ' సమాధానం ఇచ్చారు
- బీఆర్ఎస్ నేత వినోద్‌కుమార్‌కు, ఎంపీ బండి సంజయ్‌కు పోలిక ఉందా..? అన్నప్పుడు సభ చప్పట్లతో మార్మోగింది.
- కేసీఆర్ ఉన్నప్పుడు ఒక ఎకరం అయినా పంట ఎండిందా..? అని అనగానే.. 'లేదంటూ' ప్రజలు నినదించారు. మరి ఇప్పుడు ఏం రోగం వచ్చిందంటే..? 'కాంగ్రెస్ వచ్చిందంటూ' ముక్తకంఠంతో చెప్పారు.
- కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన దానిని త్వరలోనే టీవీల్లో చెబుతా.. అని అన్నప్పుడు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది
- ఈ ఎన్నికల్లో గెలిచి ఉంటే ఇప్పటికే దేశంలో అగ్గిపెట్టే వాళ్లమని కేసీఆర్ అన్నప్పుడు సభికులు జయజయధ్వానాలు చేశారు.
- బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియాలో పోస్టులు పెడితే పోలీసులు బెదిరిస్తున్నారని, వారికి రాజకీయాలు ఎందుకంటూ..? కేసీఆర్ అన్నప్పుడు ప్రజలు ఈలలు వేశారు.
- తాము కూడా ఇలాగే పోలీసులతో దౌర్జాన్యాలు చేయిస్తే కాంగ్రెస్ నాయకులు మిగిలేవారా..? అని ప్రశ్నించినప్పుడు ప్రజల నుంచి స్పందన వచ్చింది.
- సభకు చొప్పదండి, సిరిసిల్ల, హుస్నాబాద్ , వేములవాడ నియోజకవర్గాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు
- ఈద్గా వద్ద ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలం బస్సులు, లారీలు, ఆటోలతో నిండిపోయింది
- పార్కింగ్ స్థలం నిండిపోవడంతో జ్యోతినగర్, నందిని స్కూల్ వీధుల్లో సైతం వాహనాలు పార్కింగ్ చేశారు.
- డప్పుచప్పుళ్ల మధ్య నృత్యం చేస్తూ, పలు ప్రాంతాల నుంచి వచ్చిన కార్యకర్తలు ఉత్సాహంగా సభాస్థలికి చేరుకున్నారు.
- సభ ప్రారంభానికి ముందు కళాకారులు ఆటపాటలతో సభికులను, ప్రజలను హోరెత్తించారు. మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కాంగ్రెస్, బీజేపీని విమర్శిస్తూ పాడిన పాటలకు ప్రజల నుంచి భారీగా స్పందన వచ్చింది.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

తెలంగాణచౌక్, మార్చి 12: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సఖీ సెంటర్ ఇన్‌చార్జి లక్ష్మి, న్యాయవాది హేమలత పటేల్, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో-ఆర్డినేటర్ శ్రీలత పేర్కొన్నారు. నగరంలోని ప్రెస్ భవనంలో వనిత మైత్రీ పబ్లిక్ వెల్ఫేర్ సొసైటీ ప్రాజెక్ట్ ఇన్‌చార్జి విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. అనంతరం మహిళలకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ విజయలక్ష్మి, మేనేజర్ సంపత్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ తైబజార్ వేలం

హుజూరాబాద్‌టౌన్, మార్చి12: హుజూరాబాద్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మంగళవారం బల్దియా చైర్‌పర్సన్ గందె రాధిక, మేనేజర్ కే రామ్మోహన్‌రావు ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ తైబజారు వేలం నిర్వహించారు. పట్టణానికి చెందిన గుడ్డేల్గుల రాజేశ్ రూ.15 లక్షల 55 వేలకు తైబజార్‌ను దక్కించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ముక్క రమేశ్, అపరాజ ముత్యంరాజు, ఫైళ్ల వెంకట్‌రెడ్డి, నాయకులు గోవిందుల భాస్కర్, ప్రతాప కృష్ణ, సదానందం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సంపత్‌రావు, మున్సిపల్ సిబ్బంది, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

వందశాతం పన్నులు వసూలు చేయాలి

జమ్మికుంట, మార్చి12: జమ్మికుంట బల్దియా ఆస్తి పన్ను వసూలు లక్ష్యం రూ.3కోట్ల 19లక్షల 75వేలుగా ఉందని, ఈ నెల 31లోగా వందశాతం లక్ష్యాన్ని పూర్తి చేయాల్సిందేనని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ ఆదేశించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో పన్ను వసూళ్లపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇప్పటి వరకు జరిగిన పన్ను వసూళ్లపై ఆరా తీశారు. తక్కువ వసూళ్లు చేసిన సిబ్బందిని సంజాయిషీ అడిగారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు వసూలైన పన్నులు రూ.2కోట్ల 55లక్షల 71వేలని (79.97శాతం), మిగతా 20శాతం పన్ను వసూళ్లు త్వరగా చేయాలని సూచించారు. వంద శాతం వసూలు అయ్యేంత వరకు అధికారులు, సిబ్బందికి సెలవులు లేవని, ప్రతి ఒక్కరూ విధులకు హాజరుకావాలన్నారు. మేనేజర్ భూపాల్‌రెడ్డి, ఆర్ఐ భాస్కర్, సీనియర్ అసిస్టెంట్ వాణి, బిల్ కలెక్టర్లు ఉన్నారు.

తిమ్మాపూర్‌లో పోషణ పక్షం

తిమ్మాపూర్, మార్చి 12: మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని అధికారులు మంగళవారం ప్రారంభించారు. వైద్య శిబిరం నిర్వహించి, తల్లులు, బాలింతలు, పిల్లలకు ఎనీమియా పరీక్షలు చేశారు. చిన్న పిల్లలకు మొదటి వెయ్యి రోజుల్లో అందించాల్సిన ఆహారం, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సీడీపీవో సబిత వివరించారు. ఏసీడీపీవో అరవింద, సూపర్‌వైజర్ శ్రీలత పాల్గొన్నారు.

ముస్లిం ఖైదీలకు రంజాన్ సామగ్రి

రాంనగర్, మార్చి 12: రంజాన్ మాసం సందర్భంగా జిల్లా జైలులో ఉపవాస దీక్ష చేపడుతున్న ముస్లిం ఖైదీలకు ఎంఐఎం కార్పొరేటర్లు, నాయకులు పండ్లు, డ్రైఫ్రూట్స్, నమాజ్ కోసం టోపీలు, ఖురాన్ పంపిణీ చేశారు. జిల్లా జైలు పర్యవేక్షకుడు సమ్మయ్య, జైలర్ రమేశ్‌కు ఈ సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ అబ్బాస్ సమీ, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ, జాయింట్ సెక్రటరీ అతీన, ఇబ్రహీం, కార్పొరేటర్ శర్ఫొద్దీన్, నాయకులు కరీంఖాన్, సాజిద్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

కలెక్టరేట్, మార్చి 12: పార్లమెంటు ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ కలెక్టర్లను ఆదేశించారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి సంయుక్త ఎన్నికల అధికారులు సర్ఫరాజ్ అహ్మద్, లోకేశ్‌తో కలిసి మంగళవారం సాయంత్రం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లతో పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ రాజ్ మాట్లాడుతూ, ఎన్నికల కోసం ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈవీఎం ర్యాండమైజేషన్ అన్ని జిల్లాల్లో ఒకేరోజు చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, డీఆర్వో పవన్ కుమార్ ఆర్డీవో మహేశ్వర్, సీపీవో కొమురయ్య, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసీల్దార్లు రమేశ్, నరేందర్, రాజు, విజయ్‌కుమార్, అధికారులు పాల్గొన్నారు.

రాగంపేటలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సత్యం

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

చొప్పదండి, మార్చి12: మండలంలోని ఆర్నకొండ, రాగంపేట, రేవెల్లి, దేశాయ్‌పేట గ్రామాల్లో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులు రూ.20లక్షలతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులను మంగళవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కాంగ్రెస్ నాయకులు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్‌రెడ్డి, ముద్దం తిరుపతి, ఎంపీటీసీ సింగిరెడ్డి కిష్టారెడ్డి, కూకుట్ల తిరుపతి, గొల్ల సునంద, మాజీ ఎంపీటీసీ ముద్దసాని రంగన్న, ఎంపీడీవో వేణుగోపాల్ రావు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

గంగాధర, మార్చి 12: రానున్న 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని జిల్లా విద్యాధికారి జనార్దన్‌రావు సూచించారు. మంగళవారం గట్టుభూత్కూర్ జిల్లా పరిషత్ పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థులకు హాల్ టికెట్లు అందజేశారు. డీఈవోను పాఠశాల ఉపాధ్యాయులు సన్మానించారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

సైదాపూర్, మార్చి12: పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యత అని ఎంపీడీవో యాదగిరి పేర్కొన్నారు. వెన్కేపల్లి ఉన్నత పాఠశాలలో ఈజీఎస్ ద్వారా చేపట్టిన ఐఎస్ఎల్ నిర్మాణ పనులను మంగళవారం పరిశీలించి మాట్లాడారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వల్ల రోగాలకు అడ్డుకట్ట వేయవచ్చని తెలిపారు. ఆయన వెంట మాజీ వార్డు సభ్యుడు గడ్డం శేఖర్ తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ టీచర్ల ధర్నా

కలెక్టరేట్, మార్చి 12: అంగన్‌వాడీ కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు ధర్నా నిర్వహించారు. అనంతరం డీఆర్వోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్, అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ నాయకులు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తహసీల్దార్‌గా ఖాళీచరణ్

వీణవంక, మార్చి 12: మండలానికి నూతన తహసీల్దార్‌గా ఖాళీచరణ్‌ను నియమిస్తూ కలెక్టర్ పమేలా సత్పతి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో పని చేసిన తహసీల్దార్ తిరుమల్‌రావు సస్పెండ్ కాగా, కామారెడ్డిలో తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న ఖాళీచరణ్‌ను ఇక్కడికి బదిలీ చేశారు.

వీడ్కోలు సమావేశం

చొప్పదండి, మార్చి12: చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో మంగళవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో అంబటి వేణుకుమార్, మాజీ జడ్పీటీసీ ఇప్పనపల్లి సాంబయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వైద్యుల రాజిరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రబియా, బాసిరి, జలపతి, పుష్పలత, శారద, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ బీమా చేసుకోవాలి

చిగురుమామిడి, మార్చి 12: ప్రతి ఒక్కరూ జీవిత బీమాతో పాటు ఆరోగ్య బీమా కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ ప్రభుదాస్ సూచించారు. చిన్న ముల్కనూర్ గ్రామంలో డీజీబీ ములుకనూరు శాఖకు చెందిన ఖాతాదారులు బరిగల తిరుపతి, ముంజ అనిత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాలకు పీఏం జీవనజ్యోతి బీమా పథకం కింద మంజూరైన రూ.రెండు లక్షల బీమా చెక్కులను మంగళవారం ఆయన అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ అరుణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ స్వాతి, క్యాషియర్స్ చైతన్య, తిరుపతి ప్రోగ్రాం కన్వీనర్ శ్రీనివాస్, మహిళా సంఘాల సీఏలు, సభ్యులు బరిగల సదానందం, పూదరి వేణుగోపాల్, చిలువేరు వెంకటేశ్, పైడిపల్లి అంజయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

హుజూరాబాద్ రూరల్, మార్చి 12: నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు చేయూతనందించేందుకు ముందుకు వచ్చి ఉదారతను చాటుకున్నారు సింగాపూర్ ఎంపీటీసీ గుడిపాటి సరితాజైపాల్ రెడ్డి. ఆయా పాఠశాలల్లో మొత్తం 1500 మంది విద్యార్థులు ఉండగా, సుమారు రూ. 4 లక్షలతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, వాటర్ బాటిళ్లు, తదితర సామగ్రి వితరణ చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం తన సొంత గ్రామం సింగాపూర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ప్రారంభించారు. ఎంఈవో వెంకట నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ మంద మంజుల, ప్రధానోపాధ్యాయుడు భూపతి శ్రీనివాస్, ఉపాధ్యాయులు లక్కాకుల రాంప్రసాద్, మచ్చా పవన్ కుమార్, గుంటి ఎల్లయ్య, పొద్దుటూరి కిషన్‌రెడ్డి, బంటు శ్రీనివాస్, నాంపల్లి విజయలక్ష్మి, మురికి శ్రీలత, అబ్దుల్ రహీం తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం, మార్చి 12 : మండలంలోని సమస్యలపై అధికారులతో చర్చించి, పరిష్కారానికి కృషి చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లింగాల మల్లారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న, చేయాల్సిన అభివృద్ధి పనులకు సంబంధించి ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రత్యేకాధికారులు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. తహసీల్దార్ భిక్షపతి, ఎంపీడీవో శంకర్, ఎస్ఐ నరేశ్, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

'ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి' స్టాల్ ప్రారంభం

ముకరంపుర, మార్చి 12: కరీంనగర్